**పూజలు :-** **శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి** అమ్మవారికి పూజలు చేసి మెప్పించటం వలన అమ్మవారు అనుగ్రహించి **నాగ దోషం పరిహారం తెలియజేయటం జరిగింది. శ్రావణ మాసంలో పౌర్ణమినాడు ది. 07-08-2017 వ తేదీన తెలియజేసారు.**



శ్రీ త్రిముఖ దుర్గాదేవి

**పరిహారం :-** శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు తెలియజేయటమే కాకుండా అంత భయంకరమైన దోష నివారణ కోసం సాక్షాత్తు భైరవకోనలో ఉన్నటువంటి **ఆదిశేషు స్వామి వారిని శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు** తన కుమారుడుగా తీసుకొని స్వామివారిని **మోర్లవారిపాలెం** గ్రామములో అవతరించమని ఆజ్ఞ ఇచ్చినారు. **అలాగే ఆదిశేషు స్వామి వారికి సకల దేవతలు అందరు వచ్చి స్వామి వారికి పూజలు, సేవలు చేస్తారు అని అమ్మవారు స్వామి వారికి అనుగ్రహం ఇచ్చారు.**

అదే విధంగా దేవాలమునకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, తేదీలు, పూజలు, రోజులు, దేవాలయంలో ఉండవలసిన విగ్రహాలు, వాటి విశేషాలు, ఆది శేషు స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ వరకు మొత్తం శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గా దేవి అమ్మవారి కనుసన్నల్లో, అమ్మవారిచే స్వయంగా నిర్మించబడుతున్న క్షేత్రం **నాగ పంచ శేషుల క్షేత్రం.**

విగ్రహ ప్రతిష్ఠ జరిగిన నెల తరువాత మోర్ల వారి ఇలవేల్పు అమ్మవారికి మోక్షం కలిగిస్తారు. అలాగే అమ్మవారికి అన్ని దివ్య శక్తులు **శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు** ప్రసాదిస్తారు.

**శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు** మోర్ల వారి అమ్మవారిని **కుమ్మరిపాలెం** గ్రామము నుండి ది. **10-07-2025** గురు పౌర్ణమి రోజున ఒక రహస్య ప్రదేశములో **మూడు శిరస్సుల నాగేంద్రస్వామి** సమక్షంలో **మోర్లవారిపాలెం** గ్రామములో ఉంచడం జరిగింది.

**మోర్ల వారి ఇలవేల్పు అమ్మవారి యొక్క పేరు కూడా శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు తెలియజేయటం జరిగింది.**

అమ్మవారి పేరు : **మోర్ల అమ్మ తల్లి,** తరువాత **మోర్ల అమ్మ తల్లి** శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారి దివ్య ఆశీస్సులతో మోర్లవారిపాలెం గ్రామములో అవతరించబోతున్నారు.

**ప్రాముఖ్యత :-**
1. దేవతలచే పూజించబడతారు ఆదిశేషు స్వామివారు. **మోర్ల అమ్మ తల్లి** వారికి మోక్షం కలిగించటం.
2. ఎవరు అయితే భక్తులు ఆది శేషు స్వామి వారికి పూజలు చేస్తారో వారికి స్వామి వారు అన్ని వేళల, సర్వకాల సర్వ అవస్థల యందు వారి వెంట ఉండి కాపాడతారు.
3. భక్తులకు ఉన్నటువంటి కుజ దోషాలు, నాగ దోషాలు, గ్రహ దోషాలు ఈ జన్మలో ఉండే దోషాలు మాత్రమే కాకుండా గత జన్మల నుండి వచ్చే కర్మలను, దోషాలను, తొలగించటం **ఆదిశేషు స్వామివారి** ప్రత్యేకత.
4. **ఆదిశేషు స్వామి వారు** భక్తులకు మోక్షం కలిగించటం, తద్వారా వారికి ఉన్నటువంటి కళ్యాణ సమస్యలు, సంతాన సమస్యలు, హృదయ (ఆరోగ్య), జ్ఞాన (చదువు) పిల్లలకు, పెద్దలకు ఉన్నటువంటి సమస్యలు, ఐశ్వర్యం (డబ్బు) సంబంధించిన అన్ని రకాల సమస్యలు తీరుస్తూ భక్తులకు కొంగు బంగారం అయ్యి తలిచిన వెంటనే పలికి వారి సమస్యలకు పరిష్కారం చూపటానికి ఆదిశేషు స్వామి వారు **నాగ పంచ శేషులు** గా శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మ వారి ఆజ్ఞతో **మోర్లవారిపాలెంలో** అవతరించబోతున్నారు.

ఆది శేషు స్వామి వారికి మోర్లవారిపాలెం గ్రామములో **శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు** పెట్టిన ముహూర్తం ది. **16-11-2025** ఆదివారం ఉ॥ **9** గం॥లకు **శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి** సమక్షంలో **దైవపూజ** జరిగింది.

**శ్రీశ్రీశ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో...**

**నల్లూరు దాశరథి శ్రీనివాస దీక్షితులు గారిచే** ది. **28-11-2025** శుక్రవారం ఉ॥ గం.**10-38** ని॥లకు **మోర్లవారిపాలెం** గ్రామములో దేవాలయ నిర్మాణమునకు శంఖుస్థాపన కార్యక్రమము జరిగినది.

**దేవాలయం :** **గర్భాలయం, అంతరాలయం, రెండు ఉప ఆలయములు, ముఖ మండపము, ధ్వజ స్థంభం నిర్మాణం** కాబోతున్నాయి.

దేవాలయమునకు సంబంధించిన ముఖ్యమైన విగ్రహ ప్రతిష్ఠ విషయములు తరువాత తెలియజేస్తాము.

కావున దాతలు ఆలయ నిర్మాణమునకు ధన, వస్తు రూపేణా తమ వంతు సహాయ సహకారములు అందించి అమ్మ, స్వామి వార్ల కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
**త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు, భైరవకోన**
**ఆలయ నిర్మాణ కమిటి, మోర్లవారిపాలెం**

మరిన్ని వివరములకు సంప్రదించండి...

| | | |
|---|---|---|
| **ఆలపాటి శివ శంకరరావు** | **మోర్ల సత్యనారాయణ** | **మోర్ల మోహన్ బాబు** |
| Cell : 9866 314 656 | Cell : 8886 777 548 | Cell : 6281 320 039 |

మంగళమ్ మహేశ్